TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

# ADAAB CYBERABAD


www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com



విలేకరులు కావలెను

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రెండు తెలుగు రాష్ట్రాలలో అతితక్కువ సమయంలో గుర్తింపు, ప్రజాధరణ పొందిన ప్రింట్ - డిజిటల్ పత్రిక రంగంలో ముందుకు దూసుకువెళుతూ.. అందరినీ ఆకట్టుకున్న 'ఆదాబ్ సైబరాబాద్' దిన పత్రిక.

1. జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
2. జిల్లా ఫోటో గ్రాఫర్స్
3. ఆర్. సీ ఇన్చార్జులు
4. మండల రిపోర్టర్స్
5. క్రైమ్ రిపోర్టర్స్

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును.

సంప్రదించాల్సిన నెంబర్
8686861338



ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 58 | గురువారం, సెప్టెంబర్ 10, 2026, | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 58 | 10-09-2026 (THURSDAY) | PAGES: 4 | RS : 5/-


### శాసనసభ సమావేశాలు ముగిసేంత వరకు బీఆర్ఎస్ సభ్యులను

# సస్పెండ్ చేసిన స్పీకర్



హైదరాబాద్:తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతున్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే బీఆర్ఎస్ సభ్యులు నిన్నటి ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద 'చావుడప్పు' నిరసనలపై ఆందోళనకు దిగారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యులు సభా కార్యక్రమా లను అడ్డుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. దాదాపు గంటసేపటి నుంచి బీఆర్ఎస్ సభ్యులు సభను అడ్డుకుంటున్నారని మంత్రి తెలిపారు. వారిని సస్పెండ్ చేయాలని స్పీకర్‌ను కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని సభ ఆమోదించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు. ఈరోజు మూడో రోజు సభ ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి, 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలను తీవ్రంగా అడ్డుకున్నారు. స్పీకర్ ఎంత వారించినప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు తగ్గలేదు. దీంతో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదన మేరకు బీఆర్ఎస్ సభ్యులను ఈ సెషన్ ముగిసేంత వరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, మాధవరం కృష్ణారావు, కోవా లక్ష్మీ, కొనికంటి మాణిక్ రావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సంజయ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెం కటేశ్, విజయుడు, కేపీ వివేకానందను స్పీకర్ సస్పెండ్ చేశారు. అనంతరం సభ టీ బ్రేక్ కోసం వాయిదా పడింది. మరోవైపు, సస్పెన్షన్ అనంతరం స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన ఎమ్మెల్యేలను మార్షల్స్ బారికేడ్లు పెట్టి అడ్డుకోవడంతో గందరగోళం మరింత పెరిగింది. మరోవైపు, సస్పెన్షన్ తీర్మానం వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్ తీరుపై విరుచుకుపడ్డా రు. అసెంబ్లీ స్పీకర్‌తో పాటు ఆయన తల్లిని ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ దళిత ప్రజాప్రతినిధులు రోడ్డుపై నిరసన తెలిపి వెళ్తే... ఆ ప్రాంతాన్ని పేడ, పసుపు నీళ్లతో శుద్ధి చేసి అవమానిస్తారా? అని నిలదీశారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందని... బీఆర్ఎస్ నేతల 'దొరతనం' పోకడలను, బలహీనవర్గాల పట్ల చూపే కుల వివక్షను ఈ రాష్ట్రం ఎంతమాత్రం భరించబోదని స్పష్టం చేశారు. సభాపతి ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తూ, రాజ్యాంగ వ్యవస్థలను చులకన చేసేలా ప్రవర్తిస్తున్న విపక్ష నేతల ఆగడాలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

### ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన

# కేంద్రానికి మద్దతు



హైదరాబాద్:ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన శాసనసభలో వెల్లడించారు. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నట్లు వాహన యజ మానుల నుంచి గానీ, ఆటోమొబైల్ రంగ నిప ుణుల నుంచి గానీ రవాణా శాఖ దృష్టికి ఎటు వంటి సమాచారం రాలేదని మంత్రి తెలిపారు. "ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించి మా వద్ద ఎటువంటి ప్రతికూల నివేదికలు లేవు. అందువల్ల, దీనిపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసే లేదా నియంత్రణ చర్యలు చేపట్టే ఆస్కారం లేదు" అని ఆయన వివరించారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే ఏకీభవించారు. గత జూలైలో కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి సైతం లోక్‌సభలో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకు పైగా పెట్రోల్ కార్లు ఇథనాల్ కలిపిన ఇంధనంతోనే నడుస్తున్నాయని, ఇంజన్ వైఫల్యాలపై ఎటువంటి నిర్దిష్ట ఫిర్యాదులు రాలేదని ఆయన వెల్లడించారు.

### సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేలతో

# ఇలా ప్రవర్తిస్తారా



హైదరాబాద్, సెప్టెంబర్ 9: బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క విరుచుకుపడ్డారు. సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దుర్మార్గంగా వ్యవహరించారని వ్యాఖ్యానించారు. బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యేల పట్ల బీఆర్ఎస్ సభ్యులు అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. దీనికి సంబంధించిన విజువల్స్ ను మంత్రి విడుదల చేశారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మిని వెనుక నుంచి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి తోసేశారని మంత్రి తెలిపారు. గంగుల కమలాకర్.. మహిళా ఎమ్మెల్యేలను వెనుక నుంచి నెట్టుకుంటూ ముందుకు వచ్చారన్నారు. పక్కపక్కన నిలుచున్న ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలను తాకుకుంటూ సుధీర్ రెడ్డి మధ్యలోకి వచ్చారన్నారు. ఇద్దరు మహిళా సభ్యుల మధ్యకు చొరబడాల్సిన అవసరం ఏంటి అని ప్రశ్నించారు. మహిళా నేతలను అతుక్కుని ఎందుకు నిలబడ్డారని నిలదీశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సబితమ్మపై ఆ పార్టీ సభ్యులే చేయి వేశారని తెలిపారు. మహిళా నేతల పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలది కీచకపర్వం అంటూ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.

### తిరుపతి యూనివర్సిటీ

# కల నెరవేరింది

-ఇక వైజాగ్, గుంటూరులో కాలేజీలు పెట్టాలి: మల్లారెడ్డి



హైదరాబాద్:తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి ఈరోజు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తన 74వ పుట్టినరోజు సందర్భంగా శ్రీవారికి చేసుకున్న ఒక ప్రత్యేక మొక్కు తీరడంతో స్వామివారి దర్శనానికి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన మల్లారెడ్డి... విద్యా రంగంలో తన నూతన విస్తరణ ప్రణాళికలు, శ్రీవారిపై తనకున్న భక్తిప్రపత్తులను పంచుకున్నారు. "తిరుపతిలో మా మల్లారెడ్డి విశ్వవిద్యాలయానికి అనుమ తులు లభిస్తే కొండపైకి మోకాళ్లపై వచ్చి గుండు కొట్టించుకుంటానని స్వామివారికి మొక్కుకున్నాను. ఆ వడ్డీకాసులవాడు దయతలిచి నా కోరిక నెరవేర్చాడు. పర్మిషన్ రావడంతో నా మొక్కు చెల్లించుకోవడానికి ఇక్కడకు వచ్చాను.

### శాసనసభ్యులపై పోలీసులు ఎలా దాడి చేశారో

# గవర్నర్‌కు ఆధారాలు చూపాం


- లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు
- మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనపై ఫిర్యాదు చేసిన నేతలు
- శాంతిభద్రతలు, ఇతర అంశాలపై గవర్నర్‌కు ఫిర్యాదు



హైదరాబాద్, సెప్టెంబర్ 9: లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనపై, శాంతిభద్రతలు, ఇతర అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై గవర్నర్‌కు వివరంగా తెలిపాం: కేటీఆర్వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారు: కేటీఆర్అన్ని వర్గాలకు డిక్లరేషన్లు, బాండ్ పేపర్లు, అఫిడవిట్ల పేరిట 420 హామీలిచ్చారు: కేటీఆర్ ప్రజలకు హామీలు గుప్పించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది: కేటీఆర్ ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలు అమలు చేయలేదని గవర్నర్‌కు తెలిపాం: రైతుబంధు కింద గతంలో రూ.73 వేల కోట్లు ఇస్తే.. ఇప్పుడు యూరియా ఇవ్వట్లేదని తెలిపాం: కేటీఆర్ రైతు బీమా ఎగ్గొట్టి రైతులకు ధీమా లేకుండా చేశారు: కేటీఆర్ రాష్ట్రంలో నిరుద్యోగులను ఏవిధంగా మోసం చేశారో వివరించాం: కేటీఆర్ పార్లమెంటుకు రాహుల్‌గాంధీ వెళ్లినట్లే మేమూ నల్ల టీషర్టులు వేసుకుని వచ్చాం: కేటీఆర్ వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన తెలిపేందుకు అసెంబ్లీకి వెళ్లాం: కేటీఆర్శాసనసభ్యులపై నడిరోడ్డుపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపాం: కేటీఆర్ సబితపై పోలీసుల దాడి, అవమానంపై గవర్నర్‌కు ఆధారాలు సమర్పించాం: కేటీఆర్ సునీత చీర లాగి దుశ్శాసన పర్వానికి తెరలేపడంపై ఆధారాలు సమర్పించాం: కేటీఆర్ మాపై దాడులు చేసి మాపైనే కేసులు పెట్టారని గవర్నర్‌కు వివరించాం: కేటీఆర్దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు కాలేదు: కేటీఆర్

### వచ్చే మార్చి నాటికి

# భూసమస్యలన్నింటికీ పరిష్కారం



అంబేద్కర్ కోనసీమ, సెప్టెంబర్ 9: జిల్లాలోని మాచవరంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. నీరు జీవమైతే, భూమి జీవితమని అన్నారు. కోనసీమ అంటే మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి గుర్తుకొస్తారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు తమ ప్రభుత్వం నాంది పలికిందన్నారు. సామాజిక బాధ్యతగా పీ4 కార్యక్రమాన్ని తీసుకువచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని.. భూముల హక్కుల విషయంలో పారదర్శకత ఉండేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాస్‌బుక్‌లు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 56 లక్షల పాస్‌బుక్‌లను పంపిణీ చేయాల్సి ఉందని. అవినీతికి తావులేకుండా వాటిని అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న అనేక భూ సమస్యలను పరిష్కరించామని.. మిగిలిన సమస్యలపైనా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలు భూముల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సాంకేతికతను వినియోగిస్తున్నామని.. వచ్చే ఏడాది మార్చి నాటికి రాష్ట్రంలోని పెండింగ్ భూసమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

### కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్

# ఎప్పుడూ కోరుకోలేదు



హైదరాబాద్, సెప్టెంబర్ 9: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ కోరుకోలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. (బుధవారం) అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. కేసీఆర్‌కు చెడు జరగాలని ఎమ్మెల్యే హరీశ్ రావు పూజలు చేశారని స్వయంగా కవిత చెప్పారని అన్నారు. తాము ఏరోజూ కేసీఆర్ చెడు కోరుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎవరి చెడునూ కోరుకోదని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం పట్ల వేరే ఆలోచన లేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ బాత్‌రూమ్‌లో జారీ పడితే గ్రీన్ ఛానల్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వైద్యం చేయించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడు ఆరోగ్యం గురించి అడిగిన సంగతి గుర్తులేదా అంటూ నిలదీశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతను కాంగ్రెస్ గౌరవిస్తుందని చెప్పారు. 55 మంది సిబ్బందితో కేసీఆర్ పాంహౌస్ దగ్గర ప్రభుత్వం సెక్యూరిటీ పెట్టిందని మహేశ్ వెల్లడించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. రేవంత్ రెడ్డి అభిమాని అని.. ఆ అభిమానంతోనే ఆయన అలా మాట్లాడి ఉండొచ్చన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తీరు దళిత సమాజాన్ని అవమానించే విధంగా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

### ఇది బీఆర్ఎస్ సస్పెన్షన్ కాదు.. ప్రజా సమస్యలపై వేసిన

# సస్పెన్షన్ వేటు



హైదరాబాద్:తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ సభ్యులను ఈ సెషన్ ముగిసేంత వరకు సస్పెండ్ చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సస్పెన్షన్ కు గురైన తర్వాత మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేసిన వేటు కాదని, తెలంగాణ ప్రజల సమస్యలపై చేసిన సస్పెన్షన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ఘటనలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే కక్షపూరితంగా సస్పెండ్ చేశారని మండిపడ్డారు. 'ప్రజలేమో 'మా సమస్యలపై మాట్లాడండి' అని అడుగుతుంటే... రేవంత్ రెడ్డి మాత్రం 'సభ నుంచి బీఆర్ఎస్‌ను బయటకు తోసేయండి' అని మార్షల్స్‌ను ఆదేశిస్తున్నారు" అని హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామనే భయంతోనే ప్రతిపక్షం గొంతు నొక్కే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. నియంతృత్వం ఎంత పెరిగితే.. ప్రజా తిరుగుబాటు అంత బలపడుతుంది అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి అని ఆయన హెచ్చరించారు.

# గిరిజనుల ఇళ్లు కూల్చివేతపై భగ్గుమన్న నిరసన

- ఫారెస్ట్, పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ఇళ్లు, ఇంటి స్థలాలతో పాటు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి
- వికారాబాద్ జిల్లా సీపీఎం కార్యదర్శి ఆర్.మహిపాల్ డిమాండ్



**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్:** ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని బొమ్రాస్‌పేట్ మండలం ఎనిమితండ గ్రామపంచాయతీ పరిధిలోని ఊరేంటి తండాలో గిరిజనుల ఇళ్లను కూల్చివేసిన ఫారెస్ట్, పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గిరిజన సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ మాట్లాడుతూ.. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా, గిరిజనులకు ఎలాంటి సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే భారీగా పోలీసు బలగాలను మోహరించి, వారిని నిర్బంధించి జేసీబీలతో 16 పిల్లర్ల ఇళ్లను కూల్చివేయడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే గిరిజనుల ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వానికి తగదని విమర్శించారు. గిరిజన కుటుంబాలకు తక్షణమే ఇళ్లు, ఇంటి స్థలాలు, పట్టాలు, పట్టా సర్టిఫికెట్లు అందించాలని, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూల్చివేతతో నష్టపోయిన కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. ఈ అంశంపై గతంలో రాష్ట్ర, జిల్లా అటవీ శాఖ అధికారులతో పాటు మానవ హక్కుల కమిషన్, మండల, జిల్లా అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు వెంటనే స్పందించి గిరిజనుల సమస్యను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సతీష్, సుదర్శన్, నాయకులు లక్ష్మయ్య, నర్సింలు, రాములు నాయక్, రవి నాయక్, సుశీల భాయ్, విజయ్, చందు, ముకేష్, రుక్మి బాయ్, రమేష్, యాదయ్య, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యతిరేకులను శాశ్వత గృహ నిర్బంధం చేస్తారా?

- మాజీ సర్పంచుల ఆగ్రహం..
- పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్



**దోమ, ఆదాబ్ ప్రతినిధి :** ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న నాయకులను గుర్తించి శాశ్వత గృహ నిర్బంధం చేస్తే బాగుంటుందేమోనని దోమ మండలంలోని పలువురు మాజీ సర్పంచులు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మాజీ సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల కోసం రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఇచ్చిన చలో అసెంబ్లీ పిలుపులో భాగంగా బుధవారం హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమైన తమను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమ మండలం ఊట్‌పల్లి, మల్లేపల్లి, పాలేపల్లి గ్రామాల మాజీ సర్పంచులు కె. రాజిరెడ్డి, నర్సింలు, అంజిలయ్య, యశోద, తిరుపతి మాట్లాడుతూ.. తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేసేందుకు వెళ్తున్న మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదన్నారు. చీటికిమాటికి తెల్లవారుజామునే పోలీసులు ఇళ్లకు వచ్చి తలుపులు తడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో ఏ ప్రభుత్వం కూడా పోలీసు వ్యవస్థను ఈ విధంగా ఉపయోగించుకోలేదని వారు విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని అణచివేసే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. మాజీ సర్పంచులకు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# విద్యార్థులు అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని అలవర్చుకోవాలి

- ఊరట్టం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు
- ఊరట్టం గిరిజన ఆశ్రమ పాఠశాల
- ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

**ఆదాబ్ సైబరాబాద్,ములుగు :** తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ హాజరై, అనంతరం ఆయన మాట్లాడుతూ కాళోజీ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు. 'అన్యాయాన్ని ఎదిరిస్తేనే నాఎదుట మనిషివి' అని చాటిన గొప్ప మానవతావాది. విద్యార్థులు ఆయన స్ఫూర్తితో అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని అలవర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కాళోజీ కవితా పఠనం, ఉపన్యాస, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ కాళోజీ సాహిత్య సేవలను, తెలంగాణ భాషా, సంస్కృతికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ, డిప్యూటీ వార్డెన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు ఎక్కడికక్కడే!

- 30 శాతం పనులు కూడా పూర్తి కాలేదు
- పెండింగ్ టెండర్లను వెంటనే పూర్తి చేయాలి
- నిమజ్జనానికి ముందే అన్ని మౌలిక వసతులు కల్పించాలి
- భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ కన్వీనర్ ఆకుల సతీష్



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** వినాయక నిమజ్జనానికి సమయం దగ్గరపడుతున్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాట్లు ఆశించిన స్థాయిలో జరగడం లేదని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్ అన్నారు. ప్రధాన నిమజ్జన ప్రదేశాల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం, పార్కింగ్ తదితర పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు.

ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి బుధవారం కుత్బుల్లాపూర్ పరిధిలోని ప్రధాన నిమజ్జన ప్రదేశాలను ఆయన పరిశీలించారు. వెన్నెలగడ్డ చెరువు వద్ద డిప్యూటీ కమిషనర్ శంకర్‌సింగ్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కొంపల్లి సర్కిల్ పరిధిలోని ఊరకుంట, ధోమర్‌కుంట చెరువుల వద్ద పనులు నత్తనడకన సాగుతున్నాయని గుర్తించారు. వెంటనే పనుల వేగం పెంచాలని అధికారులకు సూచించారు.

## - పార్కింగ్‌పై దృష్టి

సూరారం చెరువు వద్ద నిమజ్జనానికి వచ్చే భక్తులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ సౌకర్యం కల్పించే అంశాన్ని పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. దుండిగల్ పెద్ద చెరువు వద్ద బారికేడ్లు, రోడ్డు వెడల్పు పనులు.. బౌరంపేట్ పెద్ద చెరువు వద్ద నీటి కొరత నేపథ్యంలో తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. బాచుపల్లి పెద్ద చెరువు వద్ద కూడా పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, వాటిని వేగవంతం చేయాలని కోరారు.

## - బేబీ పాండ్ ఏర్పాటుకు చర్యలు

శ్రీరాములకుంట వద్ద వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బేబీ పాండ్‌లో నిమజ్జనం నిర్వహించేందుకు చేపడుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. పాపయ్యకుంటలో మంచినీటి చెరువులో నిమజ్జనం నిర్వహించకుండా బేబీ పాండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తవుతుందని, ఐదు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని సతీష్ పేర్కొన్నారు.

## - అత్యవసర ప్రాతిపదికన పూర్తి చేయాలి

నిమజ్జన మార్గాల్లో గుంతలు పూడ్చడం, వీధి దీపాల ఏర్పాటు చేయడం, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడం, అడ్డుగా ఉన్న చెట్లను తొలగించడం వంటి పనులు ఇంకా 30 శాతం కూడా పూర్తికాలేదని సతీష్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న టెండర్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పనులను అత్యవసర ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. పనుల పురోగతిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి రెండు రోజుల్లో జోనల్ కమిషనర్‌ను కలిసి అందజేస్తామని తెలిపారు.

## - సమన్వయంతో ఉత్సవాలు

వినాయక మండపాల నిర్వాహకులకు పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి దృష్టికి తీసుకురావాలని సతీష్ సూచించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అన్ని శాఖలు, ఉత్సవ సమితి ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజిరెడ్డి, కోకన్వీనర్ జై శంకర్‌గౌడ్, డివిజన్ కన్వీనర్లు శంకర్‌గౌడ్, పెద్దబత్తుల సతీష్‌సాగర్, మాధవులు, నాగరాజు, పీసరి కృష్ణారెడ్డి, పొలబోయిన శ్రీనివాసులు, కోకన్వీనర్లు ఎల్లస్వామి, శ్రీనివాస్‌యాదవ్, కేసారం రాజు, మాధవరావు, అల్లాడి మహేష్, అశ్విన్, కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

- ఎస్సై రమేష్ కుమార్ హెచ్చరిక
- పోలీసులతో సమన్వయం చేసుకోవాలి
- కుల్కచర్లలో శాంతి కమిటీ సమావేశం



**కులకచర్ల, ఆదాబ్ ప్రతినిధి :** గణేష్ చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సౌహార్ద వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని కుల్కచర్ల పోలీసులు సూచించారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో కుల్కచర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపం ప్రతిష్ఠాపన, పండల్, నిర్వాహకులు, కార్యక్రమాలు, నిమజ్జనానికి సంబంధించిన వివరాలను ముందుగానే ఆన్‌లైన్ ద్వారా పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు. తద్వారా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసేందుకు వీలుంటుందని తెలిపారు. ఉత్సవాలను సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, నిర్వాహకులు తమ పరిధిలో జరిగే కార్యక్రమాలకు పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ప్రతి గణేష్ మండపం వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

నిమజ్జనం సందర్భంగా డీజేలు, అధిక శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. డీజే నిర్వాహకులు, ఆపరేటర్లు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిమజ్జన సమయంలో డీజే నిర్వహణకు సంబంధించి ముందస్తు బుకింగ్‌లు, అడ్వాన్సులు తీసుకోవద్దని సూచించారు. అలాగే ఎవరూ మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం, గొడవలకు దిగడం, అసభ్యంగా ప్రవర్తించడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్వాహకులు తమ బృందంలోని సభ్యులు క్రమశిక్షణతో వ్యవహరించేలా చూడాలని సూచించారు. "భక్తితో ఉత్సవాలు.. బాధ్యతతో నిర్వహణ.. పోలీసులతో సమన్వయం.. అందరి భద్రత" అనే స్ఫూర్తితో గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, భక్తులు, యువత, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కుల్కచర్ల పోలీసులు కోరారు.



# కొమ్ము శేఖర్ మాదిగకు ఓయూ డాక్టరేట్



**అదాబ్ సైబరాబాద్, తర్నాక :** ఉస్మానియా యూనివర్సిటీ 85వ స్నాతకోత్సవంలో కొమ్ము శేఖర్ మాదిగ పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో అర్బన్ గుడ్ గవర్నెన్స్‌లో మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్ల సామర్థ్య నిర్మాణం అంశంపై చేసిన పరిశోధనకు ఈ డాక్టరేట్ లభించింది. పరిమిత వనరులను అధిగమించి ఉన్నత విద్యలో రాణించిన శేఖర్‌కు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# భవానీనగర్‌లో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



**అదాబ్ సైబరాబాద్, కాప్రా :** భవానీనగర్ కాలనీ అసోసియేషన్ కార్యాలయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. మండపాల ఏర్పాటు, పోలీసు అనుమతులు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్, శాంతిభద్రతలపై అధికారులు, ఉత్సవ సమితి సభ్యులతో చర్చించారు. ఉత్సవాలను ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానీనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కులకచర్ల పోలీసుల దాడి

## రెండు ట్రాక్టర్లు స్వాధీనం.. కేసులు నమోదు



**కులకచర్ల, ఆదాబ్ సైబరాబాద్, ప్రతినిధి :** కులకచర్ల మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు కుల్కచర్ల పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. అనంతసాగర్ గ్రామానికి చెందిన ముసలి కార్తిక్ నడుపుతున్న టిఎస్31హెచ్6671 నంబరు గల నీలిరంగు ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన ముసలి మహేష్ నడుపుతున్న టిఎస్34డి4987 నంబరు గల మరో ట్రాక్టర్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు రెండు ట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కుల్కచర్ల పోలీసులు హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి సహకరించాలని ప్రజలను కోరారు.

# దళితులపై వివక్షను సహించేది లేదు

- బీఆర్ఎస్ నాయకులు దళితుల కాలనీల్లోకి వస్తే తరిమికొడతాం: పానుగంటి మహేష్ కుమార్



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** దళితులపై వివక్ష, అవమానకర వ్యాఖ్యలను సహించేది లేదని ఏ బ్లాక్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ అన్నారు. దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ నాయకులు తాత మధు, నరేందర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నిరసనగా దళితులు డప్పు చప్పుళ్లతో మాజీ సీఎం కేసీఆర్ నివాస ముట్టడికి వెళ్లారని తెలిపారు. అయితే దళితులు వెళ్లిన ప్రదేశాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం తీవ్రంగా బాధించిందని మహేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దళితుల పట్ల ఉన్న వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు దళితుల పట్ల అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శించడం మానుకోవాలని సూచించారు. దళితుల కాలనీల్లోకి బీఆర్ఎస్ నాయకులు వస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనపై దళిత సంఘాలు స్పందించి బీఆర్ఎస్ వైఖరికి తగిన సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ కోరారు.

# పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

- గాజులరామారం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో కార్యక్రమం
- పాల్గొన్న బీజేవైఎం నాయకుడు రావుల పృథ్వీ





**ఆదాబ్ సైబరాబాద్, గాజులరామారం:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో--కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి కుమారుడు, బీజేవైఎం నాయకుడు రావుల పృథ్వీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీ మాట్లాడుతూ.. కాలనీ ప్రజలందరిపై పోచమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తయి భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రముఖులు రామాదేవి, యాదగిరి, శ్రీనివాస్, బాబురావు, సంతోష్, నర్సింహ, సంజయ్, సాయి, వెంకటేష్, నాని, వంశీ, భాను, అప్సర్, తోఫీ, నసీమా బేగం, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A4985

ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

గురువారం,
సెప్టెంబర్ 10, 2026



## గణేష్ ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులతో సమావేశం... దోమ ఎస్సై వసంత్ జాదవ్ సూచనలు



**దోమ, ఆదాబ్ సైబరాబాద్ :** రానున్న గణేష్ ఉత్సవాల నేపథ్యంలో దోమ మండలంలోని గణేష్ ఉత్సవ నిర్వాహకులతో దోమ ఎస్ఐపీ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, శాంతిభద్రతలు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.

## మూడోవ రోజు మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా 28వ డివిజన్లో మంచినీటి సరఫరా గజ్జల లక్ష్మీవెంకన్న



**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం:** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం యువనేత తుమ్మల యుగంధర్ సహకారంతో మాజీ తాజా కార్పొరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న దగ్గరుండి మరి 28వ డివిజన్ లో మున్సిపల్ ట్యాంకర్ ద్వారా మూడోవ రోజు ఈరోజు మంచినీటి సరఫరా చేయడం జరిగింది. మున్నేరు కేబుల్ బ్రిడ్జ వద్ద మంచినీటి పైపు లైన్ మరమ్మత్తుల కారణంగా డివిజన్ పరిధిలో 7,8,9 వ తారీకులలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగినందున డివిజన్ ప్రజల సౌకర్యం కోసం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వాటర్ ట్యాంకర్ల ద్వారా 28వ డివిజన్ లో తాగునీరు అందించడం జరుగుతుందని మాజీ తాజా కార్పోరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకాల వీరభద్రం, పోకల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా వినాయకుడి ఆగమనం ఆటపాటలతో స్వాగతం పలికిన కాలనీ వాసులు




**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** హెచ్ఏఎల్ కాలనీ రోడ్ నంబర్--1లో వినాయకుడి ఆగమనం కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. మార్వెల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యువత ఆటపాటలతో సందడి చేస్తూ వినాయకుడికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హెచ్ఏఎల్ కాలనీ సీనియర్ నాయకుడు, కార్పొరేటర్ ఆశబావులు యాదగిరి యాదవ్ మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్గా విజయం సాధిస్తే యువతకు మరింత ప్రోత్సాహం అందించడంతోపాటు కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మరే చిన్నబాబు, కేశవ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సందీప్, మల్లేష్ యాదవ్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కవితపై అభ్యంతరకర పోస్టులు.. కానిస్టేబుల్ సస్పెన్షన్

**- శాఖాపరమైన విచారణకు ఆదేశం.. సైబర్ క్రైమ్‌లో కేసు నమోదు**



FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)

589-2026 - FIR
T.S.P.M. Orders 470,500

1. District Hyderabad P.S. Cyber Crimes PS, Hyderabad(Hyderabad) Year 2026 FIR No. 589/2026 Date 06-09-2026
2. Acts & Section(s): 75,79 BNS, 67 ITA-2000-2008,
3. a) Occurrence of Offence: Day Tuesday Date & Time From 01-09-2026 00:00:00
Date & Time To 01-09-2026 23:59:59 Prior To Time Period 0
b) Information Received at P.S.: Date & Time 06-09-2026 08:00
General Diary Reference: Entry No 24 Date & Time 06-09-2026 08:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: Online, West Beat No.
b) Address Place
Area/Mandal Street/Village
City/District HYDERABAD State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name J.Renuka Yadav & Narender
b) Father's /Husband's Name
c) Date/Year of Birth Age
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Politicians Mobile No. 9849828727
h) Address House No 8-2-316/H,Road No.14, Banjara Hills Area/Mandal Khairatabad Street/Village
City/District HYDERABAD State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించడం, చట్టాన్ని ఉల్లంఘించడంపై తెలంగాణ పోలీసులు 'జీరో టాలరెన్స్' విధానాన్ని అమలు చేస్తున్నారు. మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవితపై దూషణపూరిత, అభ్యంతరకర పోస్టులు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై ఓ పోలీస్ కానిస్టేబుల్‌పై వెంటనే సస్పెన్షన్ వేటు వేశారు. సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ ప్రకారం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్ సీపీ నుంచి ప్రాథమిక విచారణ నివేదిక అందిన తర్వాత శాఖాపరమైన విచారణ చేపట్టి.. నిబంధనల మేరకు శిక్ష విధిస్తామని స్పష్టం చేశారు.

**- క్రిమినల్ కేసు కూడా..**

కానిస్టేబుల్ కే. అనిల్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 589/2026 కింద కేసు నమోదైంది. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 75, 79 సెక్షన్లతోపాటు సమాచార సాంకేతిక చట్టంలోని 67వ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రాథమిక దర్యాప్తులో అనిల్ తన మొబైల్ ఫోన్ నుంచే అభ్యంతరకరమైన కంటెంట్‌ను పోస్టు చేసినట్లు గుర్తించారు. ఆ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)కు పంపించారు. నివేదిక ఆధారంగా, చట్టప్రకారం తదు పరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## బాలికపై అత్యాచారం.. నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**- రూ.3 వేల జరిమానా.. బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం**



**ఆదాబ్ సైబరాబాద్, గచ్చిబౌలి :** మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రాజేంద్రనగర్‌లోని రేప్, పోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం తీర్పునిచ్చింది. రూ.3 వేల జరిమానాతోపాటు బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు సైబరాబాద్ డీసీపీ (క్రైమ్స్) తెలిపారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023లో నమోదైన క్రైం నంబర్ 642/2023 కేసులో రాఘవేంద్రకాలనీ, కొండాపూర్‌కు చెందిన మీనగల వేణుగోపాల్ అలియాస్ వేణు (45) నిందితుడు. సెంట్రింగ్ పని చేసే అతడు బాధితురాలి ఇంటి సమీపంలో నివసించేవాడు. రెండో తరగతి చదువుతున్న మైనర్ బాలికను తన గుడిసె వద్దకు తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం ఎవరికీ చెప్పొద్దంటూ బాలికను బెదిరించాడు. విషయాన్ని బాలిక తన తల్లి, కుటుంబసభ్యులకు చెప్పడంతో 2023 మే 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైద్య పరీక్షల్లో బాలికపై లైంగిక దాడికి అనుగుణంగా గాయాలు ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఫోరెన్సిక్ పరీక్షల్లో సేకరించిన ఆధారాల్లో మానవ వీర్యం, శుక్రకణాలు ఉన్నట్లు తేలింది. బాధితురాలి దుస్తులు, నిందితుడు ఉపయోగించిన దుప్పటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**- రెండేళ్లలో తీర్పు**

నిందితుడిని 2023 మే 18న అరెస్టు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం చార్జిషీట్ దాఖలు చేశారు. బాధితురాలు, కుటుంబసభ్యులు, ఇతర సాక్షులు, పోలీసు అధికారులు, ఫోరెన్సిక్ నిపుణుల వాంగ్మూలాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన కారా గార శిక్ష, రూ.3 వేల జరిమానా విధించింది. బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. కేసు దర్యాప్తు, విచారణలో సమర్థంగా వ్యవహరించిన మాధాపూర్ డివిజన్ ఏసీపీ పి. శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్ రెడ్డిని సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ అభినందించారు.

## ఉద్యోగాలు అడిగేవారిగా కాదు..ఇచ్చేవారిగా ఎదగాలి

**- విద్యార్థులకు పారిశ్రామికవేత్త వీ. విద్యాసాగర్ పిలుపు**
**- భాగ్యరథి డిగ్రీ కళాశాలలో బిజినెస్ ఎక్స్‌పో--2026**



**ఆదాబ్ సైబరాబాద్, చింతల్:** విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూసేవారిగా కాకుండా.. నలుగురికి ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రముఖ పారిశ్రామికవేత్త వీ. విద్యాసాగర్ పిలుపునిచ్చారు. ఇందుకు మంచి మార్కులతో పాటు కొత్తగా ఆలోచించే తత్వం, కష్టపడే స్వభావం, పట్టుదల ఎంతో అవసరమని చెప్పారు. చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన 'భాగ్యరథి బిజినెస్ ఎక్స్‌పో--2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

**- 300 మందికి పైగా విద్యార్థులు**

విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం, సృజనాత్మకత, నూతన ఆలోచనలు పెంపొందించేందుకు నిర్వహించిన ఎక్స్‌పోలో 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. 12 స్టాళ్లను ఏర్పాటు చేసి వివిధ వ్యాపార ఆలోచనలు, సామాజిక అంశాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. స్కిల్ మేట్, ఫుడ్ అడల్టరేషన్, ఎకో క్రియేటర్స్, బొటానికల్ బ్లిస్, బడ్జెట్ ప్లానింగ్, ఎకో ఫ్రెండ్లీ గణేష్, ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్, స్టాక్ మార్కెట్, నీటి సంరక్షణ--శుద్ధీకరణ, హ్యాండ్‌లూమ్స్ తదితర అంశాలతో స్టాళ్లు ఆకట్టుకున్నాయి.

**- ప్రతి స్టాల్‌కు రూ.2 వేల ప్రోత్సాహకం**

విద్యార్థుల ఆలోచనలు, ప్రతిభను ప్రోత్సహించేందుకు ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్‌కు రూ.2 వేల చొప్పున ప్రోత్సాహక నగదు అందిస్తానని వీ. విద్యాసాగర్ ప్రకటించారు. దీంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. 1982లో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన విద్యాసాగర్ చిన్న స్థాయి నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి అల్యూమినియం, ల్యాడర్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల రంగాల్లో వ్యాపారాలను అభివృద్ధి చేశారు. ఎదురైన అనేక సవాళ్లను పట్టుదలతో అధిగమించి అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరించిన తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

**- 'కలలు కనండి.. కష్టపడండి'**

"మీ పరిస్థితులు మీ భవిష్యత్తును నిర్ణయించవు. మీ ఆలోచనలు, మీ కష్టం, మీ పట్టుదలే భవిష్యత్తును నిర్ణయిస్తాయి. కలలు కనండి.. నేర్చుకోండి.. కష్టపడండి.. పడిపోయినా మళ్లీ లేవండి" అని విద్యాసాగర్ విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత తరం విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత అపారంగా ఉన్నాయని.. వాటిని వ్యాపార అవకాశాలుగా మలుచుకోవాలని అన్నారు.

**- ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు ప్రాధాన్యం**

కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి భవిష్యత్‌లో ఉద్యోగదాతలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. బిజినెస్ ఎక్స్‌పో వంటి కార్యక్రమాలతో విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు మార్కెటింగ్, కమ్యూనికేషన్, టీమ్‌వర్క్, బిజినెస్ మేనేజ్‌మెంట్‌పై ప్రాక్టికల్ అవగాహన కలుగుతుందని తెలిపారు.
కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌రాజ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, అకాడమిక్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీల సమస్యలపై చర్చించి పరిష్కరించాలి**




**ఆదాబ్ సైబరాబాద్, బాచుపల్లి :** అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. సమస్యల పరిష్కారం కోసం బుధవారం చేపట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమంలో సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నాయకులు పి. స్వామి, పి. భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో హక్కుల కోసం పోరాడుతున్న నాయకులు, ఉద్యోగులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని, అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

**- ప్రధాన డిమాండ్లు ఇవే..**

**- ప్రీ, ప్రైమరీ, పీఎంశ్రీ మొత్తం 4,131 కేంద్రాలను రద్దు చేసి అంగన్వాడీలకు అప్పగించాలి.**
**- ఐసీడీఎస్‌కు నిధులు పెంచి మరింత బలోపేతం చేయాలి.**
**- ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు రూ.18 వేల వేతనం అమలు చేసి పీఎఫ్ సౌకర్యం కల్పించాలి.**
**- టీచర్లు, హెల్పర్లకు సంబంధించిన 15 వేల ఖాళీలను ఒకేసారి భర్తీ చేయాలి.**
**- బీఎల్ఓ, ఎస్ఐఆర్ డ్యూటీకి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.**
**- పెండింగ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ టీచర్ల ఏరియర్స్, హెల్పర్ల నుంచి టీచర్లుగా ప్రమోట్ అయిన వారికి రావాల్సిన బకాయిలు, పీఆర్సీ ఏరియర్స్, 24 రోజుల సమ్మె వేతనాలను విడుదల చేయాలి.**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అక్రమ వసూళ్లు చేస్తే కేసులే!

**- ట్రాన్స్‌జెండర్లకు ఏసీపీ బాల గంగిరెడ్డి హెచ్చరిక**



- ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి

**ఆదాబ్ సైబరాబాద్, జీడిమెట్ల:** ట్రాన్స్‌జెండర్లు గౌరవప్రదమైన వృత్తులను ఎంచుకుని సమాజంలో భాగస్వాములు కావాలని కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి సూచించారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులతో బుధవారం ఆయన సమావేశమై మాట్లాడారు. గృహప్రవేశాలు, దుకాణాల ప్రారంభోత్సవాలు, పండుగలు, మతపరమైన కార్యక్రమాల సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేయడం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం మానుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ఏసీపీ అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీస్‌తో పాటు ఇతర ప్రభుత్వ రంగాల్లో ట్రాన్స్‌జెండర్లకు ఇటీవల అందుబాటులోకి వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భిక్షాటనకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనాన్ని కొనసాగించాలని హితవు పలికారు. సమాజానికి ఉపయోగపడే వృత్తులను ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వ పథకాలు, ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలని ఏసీపీ సూచించారు. కార్యక్రమంలో జీడిమెట్ల ఎస్‌హెచ్ఓ కె. రవికుమార్, సెక్టార్ ఎస్ఐలు ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్, శ్యాంబాబు, రామచంద్రయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత రైతుల ఆగ్రహం ఉవ్వెత్తున.. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

**- రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం పొద్దటూర్‌లో దళిత రైతుల భూ పోరాటం మరోసారి ఉధృతం**




**ఆదాబ్ సైబరాబాద్,శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఏళ్లుగా న్యాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమకు న్యాయం జరగలేదని బాధిత రైతులు ఆవేదన చెందుతున్నారు. తమను మోసం చేశారని ఆరోపిస్తూ బలం రెడ్డి శ్రీనివాస్, వై.వి. విక్రాంత్ రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దళిత రైతుల భూముల వ్యవహారంలో రాజకీయ ఒత్తిళ్లు, అధికారుల అండ లేకుండా నిష్పాక్షిక విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. పన్నాలాల్‌కు సంబంధించిన సుమారు 200 ఎకరాల భూమిపై సమగ్ర దర్యాప్తు చేయాలని 50 మంది బాధిత రైతులు డిమాండ్ చేశారు. సర్వే నంబర్లు 240, 241, 249కు ఓఆర్‌సీలు జారీ చేసిన ప్రక్రియపై స్వతంత్ర సీబీఐ విచారణ జరపాలని రైతులు కోరారు. విచారణ పూర్తికాకుండానే ఎన్‌హెచ్ఆర్‌సీకి నివేదిక ఎలా సమర్పించారని అధికారులను బాధితులు ప్రశ్నించారు. అక్రమ ఆక్రమణలు, భూ మోసాలపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జి.ఓ. 111 నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినట్లు ఆరోపిస్తున్న గ్రానైట్ ప్రహరీ గోడలు, కమర్షియల్ షెడ్లు, ఇతర నిర్మాణాలను కూల్చివేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల భూములను తిరిగి అప్పగించి, ఎస్సీ రైతుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలని అధికారులను కోరారు.
టీఆర్ఎస్ఏ అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, జిల్లా కలెక్టర్, హైడ్రా, కాలుష్య నియంత్రణ మండలి, జాతీయ ఎస్సీ కమిషన్, ఎన్‌హెచ్ఆర్‌సీ తదితర 25 ప్రభుత్వ విభాగాలు, సంస్థలకు ఫిర్యాదు ప్రతులు పంపినట్లు తెలిపారు. దళిత రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బాధితులు స్పష్టం చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. త్వరలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని బాధిత రైతులు పేర్కొన్నారు.

## చేవెళ్ల 17వ వార్డులో సిసి రోడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య




**ఆదాబ్ హైదరాబాద్ చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కేంద్రంలోని 17వ వార్డు రంగారెడ్డినగర్ కాలనీ లో రోడ్డు సమస్య పరిష్కరించబడింది. రూ.50 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాటాడుతూ.. ప్రజల ఎన్నో రోజుల కోరిక మేరకు రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యమని, చేవెళ్లలోని 18 వార్డులలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో... చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వైస్ చైర్మన్ రాము గౌడ్, 17 వ వార్డు కౌన్సిలర్ మూడవత్ కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, కో ఆప్షన్ సభ్యులు ఫరిన్ ఖదీర్ పాషా , బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, చాన్ పాషా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, పడాల ప్రభాకర్, శివకుమార్ గుప్తా, శంకర్, మోహన్ రెడ్డి, జాంగిర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మాజీ ఉప సర్పంచ్లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియాకత్, జానకి రామ్, బాబు, సుబుద్ధి గౌడ్, రమేష్, సత్యానారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఏలేటి వ్యాఖ్యలపై దుమారం - విరుచుకుపడ్డ మంత్రులు

హైదరాబాద్ :బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో అసెంబ్లీలో దుమారం రేగింది. సభలోలేని సభ్యులను సస్పెండ్ చేయడం బాధాకరమని అన్నారు. సభ ఉల్లంఘన జరిగినప్పుడు బీజేపీశాసనసభపక్ష నేతగా కొన్ని అంశాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అసెంబ్లీలో పేర్కొన్నారు. ఏ నియమ నిబంధనల ప్రకారంగా సస్పెండ్ చేశారని ప్రశ్నించారు. కొత్తగా ఏమైనా పుస్తకం తయారు చేసుకున్నారా ప్రశ్నించారు. గ్రామాల్లో ఏడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి రూల్ బుక్ నడుస్తుందా అడిగారు. బీఏసీలో చెప్పినట్లు సభ నడుపుతారా లేదా రాష్ట్రంలో అనేక సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 22ఏ పై ఎప్పుడూ చర్చిస్తారో చెప్పే వరకు సభలో మా ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార పార్టీ సభ్యులు మండిపడ్డారు. "సభలో లేనివారిని సస్పెండ్ చేయడం దారుణం. ఇష్టానుసారం సస్పెండ్ చేయడం బాధాకరం. రైతు సమస్యలపై చర్చ ఉంటుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. బీఏసీలో చెప్పిన ప్రకారం సభ నడుపుతారా?" - ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేతగౌరవాన్ని కాపాడేలా మాట్లాడాలి : సభ ఔన్నత్యాన్ని కాపాడటం మనందరి బాధ్యతన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభ స్థానంలో ఉన్న వారి గౌరవాన్ని కాపాడేలా మాట్లాడాలని హితవు పలికారు.బీజేపీ సభ్యులకు ఇష్టంలేనట్లుంది : ఏ అంశంపైనైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న మంత్రి శ్రీధర్‌బాబు సభ కార్యక్రమాలను నిరంతరం అడ్డుకోవడం సమంజసమా అని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. సభ సజావుగా సాగడం బీజేపీ సభ్యులకు ఇష్టం లేనట్లుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని రోజులైనా సభ నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దళిత వర్గాలు, బలహీనవర్గాల హక్కులను కాపాడాలని సూచించారు. సామాజిక న్యాయం చేయాలని లేకపోతే ఏమనాలని ప్రశ్నించారు. విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, 22ఏ సమస్యపైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నామని వెల్లడించారు.వారిని సమర్థించడం మంచి పద్ధతి కాదు : బీజేపీ సభ్యుల వైఖరి మార్చుకుంటేనే మరింత ఎదుగుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. దళితులను అవమానించినవారిని సమర్థించడం మంచి పద్ధతి కాదని సూచించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడితే వారిని మెచ్చుకోవచ్చని పేర్కొన్నారు. ఎందుకు శుద్ధి చేశారో చెప్పండి : సభ సజావుగా జరగడం బీజేపీ సభ్యులకు ఇష్టంలేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సభ్యసమాజం తలదించుకునేలా స్పీకర్‌పై ఇష్టానుసారం మాట్లాడతారా అని నిలదీశారు. నిరసన కార్యక్రమం చేస్తుంటే శుద్ధి చేయడం మంచి పద్ధతా? అని ప్రశ్నించారు. ఎర్రవల్లిలో దళితులు కార్యక్రమం చేసిన చోట శుద్ధి చేయడాన్ని ఏమనాలని?, ఖర్గే కూర్చున్న వేదికను ఎందుకు శుద్ధి చేశారో సమాధానం చెప్పాలని బీజేపీ సభ్యులను డిమాండ్ చేశారు. అప్పుడే సభకు వస్తాం : శాసనసభ నుంచి బీజేపీ వాకౌట్ చేసింది. ప్రభుత్వం అజెండా అంశాలను ముందే ఇవ్వట్లేదని బీజేపీ ఎమ్మెల్యేలు ఆరోపింటారు. స్పష్టమైన అజెండా ఇచ్చిన తర్వాతే సభ వస్తామని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.



## 'ఒకరి చావు కోరడం సమర్థనీయం కాదు'.. కేసీఆర్‌పై వ్యాఖ్యలకు ఎమ్మెల్యే వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 9: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరణ ఇచ్చారు. (బుధవారం) మీడియాతో మా ట్లాడుతూ. ఒకరి చావు కోరడం ఏ మాత్రం సమర్థనీయం కాదన్నారు. ముఖ్యమంత్రిని, దళిత అసెంబ్లీ స్పీకర్‌ను, మహిళా మంత్రులను అసభ్యకరంగా కులాల పేరుతో దూషిస్తూ వ్యక్తిగతంగా బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని.. స్పీకర్‌ను అసభ్యపదజాలంతో దూషించారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కడుపు మండి కేసీఆర్ వెంటనే అసెంబ్లీకి రావాలని, సమస్యలపై చర్చించాలని కోరినట్లు తెలిపారు.తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలదని.. కేసీఆర్ కుటుంబ ఒక్కరిదే కాదని ఎమ్మెల్యే అన్నారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎంపై, వారి కుటుంబ సభ్యులపై బూతులు తిడుతున్నారని ఫైర్ అయ్యారు. 'మీ ఇంట్లో కూడా ఆడబిడ్డలు ఉన్నారు కదా. వారి ముందు ఇలా మాట్లాడుతారా. టీవీలలో మీ బూతులు వినలేక మహిళలు చెవులు మూసుకుంటున్నారు. మీ కుటుంబ సభ్యులు కూడా ఆ మాటలు వినలేక తలదించుకుంటున్నారు' అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తలిపారు. అలాగే, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కుమారుడు రాహుల్ గాంధీపై 'ఎక్కడ సచ్చిండు రాహుల్ గాంధీ' అని మూడు రోజుల క్రితం కరీంనగర్‌లో కేటీఆర్ మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా మీడియాకు ఎమ్మెల్యే విడుదల చేశారు.



## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త.. పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్య చేపట్టింది. 2వ వేతన సవరణ కమిషన్ (పీఆర్‌సీ) నివేదికను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ మేరకు రెండో పీఆర్సీ ఛైర్మన్ ఎన్. శివశంకర్‌కు లేఖ రాశారు.గతంలో నియమించిన రెండో వేతన సవరణ కమిషన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పీఆర్‌సీ అమలుపై ఉద్యోగ సంఘాల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. బకాయి ఉన్న డీఏలు విడుదల చేయాలని, పీఆర్‌సీ నివేదిక ఆధారంగా ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.ఈ అంశాలపై ఉద్యోగులు ఆందోళన బాట పట్టడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. పీఆర్‌సీ కమిషన్ వేగంగా నివేదిక సమర్పిస్తే.. దాని ఆధారంగా ఉద్యోగుల వేతన సవరణపై తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.కమిషన్ నివేదిక అందిన తర్వాత ఫిట్‌మెంట్, వేతన సవరణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో పీఆర్‌సీ ప్రక్రియపై ఉద్యోగుల్లో మరోసారి ఆశలు నెలకొన్నాయి.



# తిరుమల పర్యటనలో ఉన్న మల్లారెడ్డిని కూడా సస్పెండ్ చేశారు

హైదరాబాద్ :తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ వేటుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని తీవ్రంగా అభాసుపాలు చేస్తోందని, ప్రజా సమస్యలు, కీలకమైన జీవో 97, 22-ఏ వంటి అంశాలపై చర్చ జరగకుండా తప్పించుకునేందుకే విపక్ష సభ్యులను సస్పెండ్ చేస్తోందని ఆరోపించారు.సభకు రాకుండా తిరుమల పర్యటనలో ఉన్న మల్లారెడ్డితో పాటు, సభలో లేని పద్మారావు గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, కేటీఆర్, గంగుల కమలాకర్ పేర్లను కూడా సస్పెన్షన్ జాబితాలో చేర్చడం శాసనసభా చరిత్రలోనే హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి చదివిన జాబితా ఒకటైతే, స్పీకర్ ప్రకటించిన పేర్లు మరో విధంగా ఉన్నాయని తప్పుబట్టారు.తెలంగాణ సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఎలాంటి సస్పెన్షన్ వేటు వేయకుండా సభలోనే కూర్చోబెట్టుకున్నారని విమర్శించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ అంటే బీఆర్ఎస్‌కు ఎంతో గౌరవం ఉందని, ఆయనపై గౌరవంతోనే నాడు స్పీకర్ ఎన్నికలో అభ్యర్థిని కూడా నిలబెట్టలేదని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ నాయకులు నిత్యం 'దళిత స్పీకర్' అని వర్గీకరిస్తూ ఆయన ఇమేజ్‌ను డ్యామేజ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఏఐ ఫేక్ ఫొటోలతో బీఆర్ఎస్ నేతలను నెగెటివ్‌గా వైరల్ చేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళుతుంటే తమ నేతలను అరెస్ట్ చేయడం, జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని తలసాని ధ్వజమెత్తారు.



చావును కోరుకుంటూ వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మె ల్యేపై

# ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం

- సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు

ఆదాబ్ సైబరాబాద్, గచ్చిబౌలి : తెలంగాణ భాష, యాస, సంస్కృతికి విశేష సేవలందించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఐపీఎస్ పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కాళోజీ సాహితీ, సామాజిక సేవలను సీపీతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది స్మరించుకున్నారు. ప్రజల భాషలోనే ప్రజల సమస్యలను తన రచనల్లో ప్రతిబింబించిన కాళోజీ.. తెలంగాణ ప్రజల జీవన విధానం, కష్టాలు, ఆకాంక్షలకు తన కలంతో గొంతుకగా నిలిచారని సీపీ రమేష్ పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలు, అన్యాయాలు, అసమానతలపై స్పందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఆయన కృషి చిరస్మరణీయమన్నారు.తెలంగాణ భాష, యాసకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కాళోజీ పాత్ర కీలకమని తెలిపారు. ప్రజల నుడికారాన్ని సాహిత్యంలో గౌరవప్రదంగా నిలిపిన ఆయన రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అర్థం చేసుకుని స్పందించే తత్వాన్ని కాళోజీ నుంచి ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు.ప్రజలతో సన్నిహితంగా పనిచేసే పోలీసు శాఖకు ప్రజా భాష, వారి భావోద్వేగాలను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొని కాళోజీకి ఘనంగా నివాళులర్పించారు.



## హైదరాబాద్ నారాయణ కాలేజీ విద్యార్థిపై క్లాస్‌మేట్స్ దాడి, కేసు నమోదు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన 16 ఏళ్ల విద్యార్థిపై సహ విద్యార్థులు దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సంతోష్‌నగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో అబ్దుల్ రెహమాన్ బిన్ ఖలీద్ (16) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం పరీక్ష పత్రాలకు సంబంధించిన విషయంలో అతడికి, మరో ముగ్గురు సహ విద్యార్థులకు మధ్య వివాదం నెలకొంది. కళాశాల సిబ్బంది జోక్యం చేసుకుని గొడవను సద్దుమణిగేలా చేసి విద్యార్థులను ఇళ్లకు పంపించివేశారు.అయితే, కాలేజీ ముగిసిన తర్వాత ఇద్దరు విద్యార్థులు అబ్దుల్ రెహమాన్‌ను అడ్డగించి, ఫైట్ చేయాలంటూ సవాల్ విసిరారు. దీంతో అతను సంతోష్‌నగర్‌లోని 7బి గ్రౌండ్‌కు వెళ్లాడు. అక్కడ నిందితుల్లో ఒకరు అతడిపై విచక్షణారహితంగా దాడి చేయడంతో స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని అప్నా ఆసుపత్రికి తరలించారు.బాధితుడి తండ్రి ఖలీద్ బిన్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐఎస్ సదన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.



## రాయదుర్గంలో పాలిటెక్నిక్ విద్యార్థుల మెరుపు ధర్నా

కొండాపూర్, సెప్టెంబర్ 9 : పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో రాస్తారోకో చేపట్టారు. జీఓ 97ను వెంటనే రద్దు చేయాలని, తమ విద్యా భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రాయదుర్గంలోని లిడ్క్యాప్ ముందున్న జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని విద్యార్థులు ఆరోపించారు. తమను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు సంవత్సరాల పాటు కష్టపడి చదివే తమ విద్యా కాలం, భవిష్యత్తు అనిశ్చితిలో పడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల రాస్తారోకోతో పోలీసులు రంగంలోకి దిగారు. ఆందోళన విరమించాలని పోలీసులు సూచించినప్పటికీ విద్యార్థులు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో పలువురు విద్యార్థులపై పోలీసులు చేయి చేసుకున్నారని విద్యార్థులు ఆరోపించారు.




# శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ - హరీశ్‌రావు, కేటీఆర్‌తో సహా 22 మంది

హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై శాసనసభలో సస్పెన్షన్ వేటు పడింది. దీంతో ఈ సమావేశాలకు మొత్తంగా బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు దూరంగా ఉండనున్నారు. శాసనసభ సజావుగా కొనసాగకుండా అడ్డుకుంటున్న బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌కు శ్రీధర్‌బాబు సిఫారసు చేయగా, స్పీకర్? అనుమతిస్తూ వేటు వేశారు. శాసనసభ నుంచి బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కోవా లక్ష్మి, మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజేయుడు, కె.సంజయ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానందలపై సస్పెన్షన్ వేటు పడింది.సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటన : మూడో రోజు సభ ప్రారంభమైన వెంటనే 'వి వాంట్ జస్టిస్' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసన సభా కార్యకలాపాలకు అడ్డు తగిలారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగించారు. దీంతో వారిని సభ నుంచి సస్పెండ్ చేయాలని శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. దీంతో స్పీకర్ సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మార్షల్స్ అడ్డుకున్నారు.సభ సజావుగా నడిచేలా : సభాపతికి చేయాల్సిన అవమానాలన్నీ బీఆర్ఎస్ నేతలు చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అవమానాలు కొనసాగించే పరిస్థితి మానుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. సభాపతి సూచన చేస్తే వాదన పెట్టుకోకుండా సభ సజావుగా నడిచేలా చూడాలన్నారు. వెల్‌లోకి వచ్చి చేయాల్సిన అవమానాలన్నీ చేసి స్పీకర్‌పై సవాల్ విసురుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవానికి భంగం కలిగించే ప్రయత్నం చేయొద్దని కోరారు. విభజన తీసుకురావడానికి మరో ప్రయత్నం మంచిది కాదని, సభాపతితో పాటు వారి తల్లిని దూషిస్తే నిరసనలు తెలిపారని అన్నారు.న్యాయం కావాల్సింది బలహీనవర్గాలకు : నిరసనలో భాగంగా దళిత సంఘాలు ఎర్రవల్లిలోని రోడ్డుపై నడిస్తే అక్కడ పసుపు నీళ్లతో శుద్ధి చేశారని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు నీటితో రోడ్డు శుద్ధి చేసి అవమానించడమే కాకుండా న్యాయం కావాలంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం కావాల్సింది బలహీనవర్గాలు, దళిత, గిరిజనులకని పేర్కొన్నారు. బీఆర్?ఎస్ చేతుల్లో అవమానానికి గురవుతున్న పేద ప్రజలకు న్యాయం జరగాలని చెప్పారు. విపక్ష నేతల ఆగడాలు, అవమానాలను ప్రభుత్వం సంయమనంతో భరిస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని విపక్ష నేతలు ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. దొరతనం పోకడలను భరించడానికి తెలంగాణ రాష్ట్రం సిద్ధంగా లేదని ఘాటుగా స్పందించారు.



EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD


## చంపడానికైనా, చావడానికైనా సిద్ధమనడం అరాచకం



**కుప్పం** :నియోజకవర్గంలో నిర్వహించిన వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్సీ భరత్ చేసిన వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు మెంబర్, బీజేపీ సీనియర్ నేత భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "చంపడానికైనా, చావడానికైనా సిద్ధపడేవారికే టికెట్లు ఇస్తాం.. ప్రత్యర్థులు రక్తాన్ని కోరుకుంటే రక్తాభిషేకం చేసైనా సరే గెలుస్తాం" అని ఎమ్మెల్సీ భరత్ వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా అవమానించడమేనని, ఇది వైసీపీ నాయకత్వంలోని అరాచకత్వానికి పరాకాష్ఠ అని మండిపడ్డారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వైసీపీని కేవలం 11 స్థానాలకే పరిమితం చేసి ఘోర పరాజయాన్ని అందించినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. 2019-24 మధ్య ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను 'రాక్షస ప్రదేశ్'గా మార్చారని తీవ్రంగా విమర్శించారు. రాజకీయాల్లో శాంతియుత పోటీ ఉండాలి కానీ... చంపుతాం, చస్తాం అంటూ భయానక వాతావరణం సృష్టించడం సరికాదని హితవు పలికారు. ప్రజల మధ్య హింసను ప్రేరేపిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాట్లాడిన ఎమ్మెల్సీ భరత్‌పై పోలీసులు తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 'మూడేళ్ల క్రితం ఇదేరోజున చంద్రబాబు అక్రమ అరెస్ట్'

మూడేళ్ల క్రితం ఇదే రోజు, రాజకీయ కక్ష సాధింపులకు తెరలేపిన గొడ్డలి పార్టీ చంద్రబాబును అక్రమ కేసులో అరెస్ట్ చేసి, అర్ధరాత్రి నిర్బంధించి 53 రోజుల పాటు జైల్లో పెట్టిందని మంత్రి లోకేశ్? ధ్వజమెత్తారు. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమ కేసులతో చంద్రబాబును వేధించినా, ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మాత్రం "నిజం గెలవాలి" అంటూ ఆయనకు అండగా నిలిచిందని గుర్తు చేశారు.చివరకు కక్ష సాధింపు రాజకీయాలకు, అక్రమ కేసులకు న్యాయస్థానాలే చెక్ పెట్టాయని, చంద్రబాబు నిర్బంధం నుంచి బయటకు వచ్చారని తెలిపారు. అబద్ధాలతో, అక్రమ కేసులతో నిజాన్ని ఎన్నాళ్లూ బంధించలేరని నిరూపితమైందని, కుట్రలు ఓడిపోయి నిజం గెలిచిందని లోకేశ్? స్పష్టం చేశారు. నాటి చీకటి రోజుల్లో చంద్రబాబుకు అండగా నిలిచిన ప్రతి తెలుగువాడి మద్దతును ఎప్పటికీ మర్చిపోలేమని, వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.టీడీపీ ఎన్నారై విభాగం నూతన



కార్యవర్గం మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి లోకేశ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసింది. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ "సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదేరోజు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు. ఏ తప్పు చేయని నాయకుడిని అక్రమంగా 53 రోజుల పాటు నిర్బంధించారు. కుటుంబస భ్యులకు సరైన ములాఖత్‌లు కూడా ఇవ్వలేదు. ఆ పరిస్థితుల్లో రాజకీయాలు అవసరమా అని బ్రహ్మణి కూడా నాతో అంది.కోర్టు హాల్ బయట చెక్క కుర్చీలో చంద్రబాబును కూర్చోబెట్టిన ఫొటోను లోకేశ్ ప్రదర్శించారు. నాటి చీకటి రోజులను ధైర్యంగా ఎదుర్కొన్న తీరును ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. రాష్ట్రానికి ఎంతో సేవ చేసిన నాయకుడికి ఈ దుస్థితి ఏంటని ప్రపంచమంతా కదిలింది. నిజం గెలిచిన తీరుకు గుర్తుగా సాయంత్రం 53 దీపాలు, కాండిల్స్ వెలిగిద్దాం. కలిసికట్టుగా 2029లోనూ ఎన్డీఏను గెలిపించాలని" మంత్రి లోకేశ్ అన్నారు.గత వైఎస్సార్సీపీ హయాంలో టీడీపీ నేతలను అక్రమ కేసులతో వేధించారని మంత్రి లోకేశ్ అన్నారు. చంద్రబాబును అక్ర మంగా అరెస్టు చేసినప్పుడు ఎన్నారైలు అండగా నిలిచారన్నారు. ఎన్నారైలు ఇచ్చిన బలంతో తెలుగుజాతి కోసం నిలబడ్డామన్నారు.జగన్‌పై టీడీపీ నేతల ఆగ్రహం: మరోవైపు చంద్రబాబును అక్రమ కేసులో అరెస్ట్ చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ నేతలు ఆనాటి జగన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సెప్టెంబర్ 9 తెలుగుజాతి చరిత్రలో చీకటి రోజని మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, సవిత, కేశవ్, నారాయణ, సుభాష్, ఎంపీ సానా సతీష్ తెలిపారు. చంద్రబాబు అరెస్టును 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో నిరసించి, అనుభవశాలి చంద్రన్నకు అండగా నిలిచారని గుర్తు చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జగన్ తన రాజకీయ పతనానికి ఎది వేసుకున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.నాలుగు దశాబ్దాల టీడీపీని చంద్రబాబు అరెస్టుతో అణగదొక్కాలని చూసిన జగన్ ప్రయత్నాలను తెలుగుజాతి మొత్తం తిప్పికొట్టి కుట్రలకు చరమగీతం పాడారని మంత్రులు స్పష్టం చేశారు. చంద్రబాబు అరెస్టుతో టీడీపీని బలహీనపం చాలన్న జగన్ కుట్రలు బెడిసికొట్టాయని ఎంపీ సానా సతీష్ అన్నారు. 'నిజం గెలవాలి ' అంటూ యావత్ ప్రపంచం చంద్రబాబుకు అండగా నిలిచిందన్నారు. చివరకు నిజమే గెలిచిందని, న్యాయస్థానాల్లో అక్రమ కేసులు నిలబడలేకపోయాయని తెలిపారు.

## కొందరు నేతలు దేశాన్ని చులకన చేయడం సరికాదు

**నెల్లూరు, సెప్టెంబర్ 9:**
పల్లెటూరిలో పుట్టినప్పటికీ.. పదవులు వాటంతటవే తనను వెతుక్కుంటూ వచ్చాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. చదువురాని కుటుంబంలో జన్మించినా దేశ స్థాయిలో అటు ప్రభుత్వ, ఇటు పార్టీ పదవులు చేపట్టగలిగానని చెప్పారు. ప్రధాని నరేంద్ర 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేసు న్నారని తెలిపారు. అన్ని రంగాల్లో దేశం వికసించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయంగా భారత్ అత్యంత వేగంగా ఆర్థికంగా దూసుకెళుతోందని వెల్లడించారు. గ్రామీణ సడఖ్ రోడ్లు వాజ్‌పేయి పుణ్యమే. .ప్రస్తుత నేతలు కొందరు దేశాన్ని చులకన చేస్తూ విమర్శలు చేయడం సరికాదని వెంకయ్య అన్నారు. పరిపాలన లోపాలుంటే, సమస్యలు పరిష్కారం కాకుంటే విమర్శించాలన్నారు. వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులు, మహిళలపై విమర్శలు మంచివి కాదని తెలిపారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి పదవి ఇస్తే వద్దన్నానని.. ఆర్థిక ప్రాధాన్యం లేని



గ్రామీణశాఖ ఇవ్వమంటే పెద్దగా నవ్వారంటూ ఆనాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులను కలపడం.. వరసగా శంకుస్థాపనలు, తరువాత ప్రారంభోత్సవాలు చేయడం తన అదృష్టమన్నారు. గ్రామాల్లో గ్రామీణ సడఖ్ రోడ్లు వాజ్‌పేయి పుణ్యమే అని చెప్పుకొచ్చారు. మోరల్ క్లాసులు నిర్వహించాలి...'నా జీవితంలో ఎన్నెన్నో చేసినా.. స్వర్ణ భారత్ ట్రస్ట్ అత్యధికంగా సంతృప్తిని ఇచ్చింది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేనన్ని లక్షల ఇళ్లని తెలంగాణ, ఏపీకి ఇచ్చాం. కోవూరు మండలంలో రూ.4వేల కోట్లతో మిథానీ కంపెనీ వచ్చి ఉంటే.. ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయేవి. పదవిలో ఉన్నప్పుడు 35 మంది కేంద్ర మంత్రులతో సమావేశం నిర్వహించాను. అందరితో చర్చించి ఏపీకి పలు ప్రాజెక్టులు వచ్చేలా చూశాను. మేము చదువుకునే సమయంలో మోరల్ క్లాసులు ఉండేవి. సమాజంలో ఐక్యత, సఖ్యత తగ్గిపోతున్నాయి. స్కూళ్లలో మానవ విలువలు నేర్పే మోరల్ క్లాసులు నిర్వహించాలని మంత్రి లోకేశ్‌ను కోరుతున్నాను. స్కూళ్లల్లో ఖచ్చితంగా ఫోన్లు నిషేధించాలి. సోషల్ మీడియా యాంటీ సోషల్ ఎలిమెంట్‌గా మారింది. అబ్యూజ్, పెట్రే, వయిలెన్స్ ఉండకూడదు. చట్టసభల్లో గౌరవంగా మెలగాలి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 12 మందిని సస్పెండ్ చేశాను. దేశంలో పాశ్చాత్య పోకడలు పెరిగిపోతున్నాయి. కొందరు తల్లిదండ్రులు భోజనాల సమయం లోనూ పిల్లలకి ఫోన్లు ఇవ్వడం దురదృష్టకరం. 25 దేశాల్లో ఫోన్ వాడకంపై పలు ఆంక్షలు అని వెంకయ్య

## ఆత్మహత్యల నివారణకు బహుముఖ వ్యూహం అమలు చేస్తాం



**అమరావతి, సెప్టెంబర్ 8 :**
ఆత్మహత్యల నివారణకు బహుముఖ వ్యూహం అమలు చేస్తామని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. రేపు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినమని.. ఈ సందర్భంగా మానసిక, ఆరోగ్య సేవల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ మేరకు మంత్రి సత్యకుమార్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. టెలీ-మానస్ 14416 ద్వారా సత్వర కౌన్సెలింగ్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆశా, ఏఎన్ఎంలకు గేట్‌కీపర్ ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. మానసిక ఒత్తిడి సంకేతాలను గుర్తించేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని అన్నారు. 2023-25లో 463 పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు మంత్రి సత్యకుమార్ చెప్పారు. 40,740 మంది పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. 308 కళాశాలల్లో 35,598 మంది విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. 307 సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. 3,086 మంది ఉపాధ్యాయులకు మానసిక ఆరోగ్య శిక్షణ ఇచ్చామని తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య కేసులు సున్నా దిశగా చర్యలు చేపట్టామని అన్నారు.

## సెప్టెంబర్ 9 తెలుగుజాతి చరిత్రలో చీకటి రోజు

**అమరావతి: సెప్టెంబర్ 9**
తెలుగుజాతి చరిత్రలో ఎన్నటికీ మరచిపోలేని చీకటి రోజని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మూడేళ్ల క్రితం అప్పటి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులతో నిర్బంధించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని ఆయన విమర్శించారు. రాజకీయ కక్షసాధింపుతో చంద్రబాబుపై పన్నిన కుట్రలే చివరకు వైసీపీ పతనానికి నాంది పలికాయని పేర్కొన్నారు.



చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపినా, ప్రజల్లో ఆయనపై ఉన్న విశ్వాసాన్ని మాత్రం ఎవరూ జైలులో పెట్టలేకపోయారని అన్నారు. ఆ కష్టకాలంలో చంద్రబాబుకు అండగా యావత్ తెలుగుజాతితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు నిలిచారని మంత్రి గుర్తుచేశారు.ఎన్ని రాజకీయ కక్షలు, నిర్బంధాలు ఎదురైనా చంద్రబాబు ప్రజల పక్షాన నిలిచి పోరాడారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు చేసిన సేవలు, ఎదుర్కొన్న పోరాటాలు, ప్రజల కోసం అందించిన కృషి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ప్రజల విశ్వాసమే చంద్రబాబు బలమని, ఆ విశ్వాసంతోనే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రవాణా సౌకర్యాలేంటి?

**విజయనగరం జిల్లా** :భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై హైకోర్టు స్పందించింది. విశాఖపట్నం నగరం నుంచి ఈ కొత్త విమానాశ్రయానికి ప్రజా రవాణా (కనెక్టివిటీ) సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు, పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందులో భాగంగా విమానాశ్రయం చేరుకునేందుకు ఎలాంటి రవాణా సౌకర్యాలు కల్పించారు, ఏయే సమయాల్లో బస్సులు తిప్పుతున్నారు, ఎన్ని విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి, ఆయా సమయాలకు తగ్గట్టు రవాణా సౌకర్యం ఉందా తదితర వివరాలను తమ ముందు ఉంచాలని ఆదేశించింది.విచారణ వాయిదా వేసిన కోర్టు : ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సివిల్, వాణిజ్య కార్యకలాపాలను నిలిపివేస్తూ భోగాపురం అంతర్జాతీయ విమాశ్రయం నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీచేసిన నోటిఫికేషన్?ను సవాలు చేస్తూ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావు, మరో ఇద్దరు హైకోర్టులో పిల్



వేశారు.ప్రయాణికుల ఇబ్బందులు: వారి తరఫున న్యాయవాది వి.లక్ష్మీహరీశ్? వాదనలు వినిపిస్తూ భోగాపురం విమానాశ్రయం చేరుకోవడానికి పెద్ద సమస్యగా ఉందన్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది అన్నారు. బస్సుల సౌకర్యం లేదన్నారు. ఒకసారిగా విశాఖ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలను నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం భోగాపురం విమానాశ్రయానికి ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యాలేమిటో చెప్పాలని ఏజీని ప్రశ్నించింది.ప్రభుత్వ వివరణకు కోర్టు సూటి ప్రశ్న : రాష్ట్రప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ సాధారణ రవాణా బస్సుల సౌకర్యంతో పాటు అదనంగా 20 ఎలక్ట్రికల్ బస్సులు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నడుస్తున్నాయన్నారు. కార్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వాదనలపై ధర్మాసనం స్పందిస్తూ రాత్రి ఏడు గంటల తర్వాత విమానాలు రాకపోకలు సాగించడం లేదా అని ప్రశ్నించింది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన బస్సులు సరిపోవేమోనని అభిప్రాయపడింది. విమానాల రాకపోకల సమయం, ఆ సమయాల్లో కల్పించిన రవాణా సౌకర్యాలేమిటో కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది.

## పెదగనగళ్లవాని పేటను మింగేస్తున్న నాగావళి - సగంలోనే ఆగిన రక్షణ పనులు

**శ్రీకాకుళం జిల్లా** :పెదగనగళ్లవాని పేట వద్ద నాగావళి నదీ తీరం కోతకు గురవుతోంది. ఇప్పటికే సరుగుడు, జీడి మామిడి, తాటి చెట్లతో పాటు కొన్ని ప్రైవేటు ఆస్తులు, ఇతర నిర్మాణాలు నదీ గర్భంలో కలిసిపోయాయి. గతేడాది జూన్‌లో 5 వేల మంది మత్స్యకారులతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిన తీర ప్రాంతం సైతం కనుమరుగైంది. సమస్య తాత్కాలిక పరిష్కారానికి నిర్మిస్తున్న రాతికట్ట పనులు మధ్యలో నిలిచిపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.ఒడిశాలో పుట్టిన నాగావళి నది సుమారు 256 కిలోమీటర్లు ప్రవహించి పీజీపేట వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. ఎనిమిదేళ్ల కిందట నదిలో ఇసుక తవ్వకాలు, చేపల చెరువుల కోసం నదీ గర్భంలో భారీగా రాళ్లు వేయడంతో నాగావళి ప్రవాహ దిశ మారిపోయి కోతకు గురికావడం మొదలైంది. ఆ ప్రాంతంలో చాలా చోట్ల లోతు పెరిగి ప్రమాదకరంగా తయారైంది. మత్స్యకారులు, పర్యా టకులు ప్రమాదాలకు గురై ఇప్పటి వరకు 12 మంది మృత్యువాతపడ్డారు. నదిలో వరద ప్రవాహం పెరిగితే ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వానికి నివేదిక : సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే గొండు శంకర్ చెన్నైకి చెందిన నిపుణుల కమిటీని ఏడాది కిందట పీజీ పేటకు రప్పించారు. వారు నదీ ప్రాంతాన్ని



పరిశీలించి ఎల్ ఆకారంలో శాశ్వత గ్రోయిన్ నిర్మించాలని సూచించారు. 94 కోట్ల 50 లక్షల అంచనాలు రూపొందించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. ఆ నిధులు మంజూరు కాకపోవడంతో 270 మీటర్ల పొడవు, 10 అడుగుల వెడల్పుతో తాత్కాలికంగా గ్రోయిన్ నిర్మించి నీటి ప్రవాహం మళ్లించాలని నిర్ణయించారు. ఆ మేరకు కలెక్టరు డీఎంఎఫ్ నిధులు రూ.2 కోట్లతో 180 మీటర్ల పని పూర్తి చేశారు. నిధుల లేమి కారణంగా 90 మీటర్ల నిర్మాణం ఆగిపోయింది. దీంతో ఆశించిన స్థాయిలో నీరు మళ్లకపోవడంతో కోత కొనసాగుతోంది. రాతికట్ట పనులు సగంలో నిలిచిపోవడం వల్ల నది, సముద్రం మధ్య భారీగా ఇసుక మేటలు ఏర్పడ్డాయి. మత్స్యకారులు వేటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. లక్షలు వెచ్చించి తయారు చేసుకున్న పడవలు ఒడ్డునే నిలిచిపోయాయి. వేట సాగక కుటుంబాల పోషణ కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. త్వరలోనే మిగిలిన పనులు పూర్తి చేసి మత్స్యకార గ్రామాలకు రక్షణ కల్పిస్తామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు."పెదగనగళ్లవాని పేట వద్ద నాగావళి నది కోత సమస్యను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. తాత్కాలిక రాతికట్ట పనులు నిధుల లేమితో నిలిచిపోయాయి. త్వరలోనే మిగిలిన పనులను కూడా పూర్తి చేసి మత్స్యకార గ్రామాలకు రక్షణ కల్పిస్తాం. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

## మద్యం రవాణా కుంభకోణంలో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి దక్కని ఊరట



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** ఏపీ మద్యం రవాణా కుంభకోణం కేసులో నిందితుడు ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. బుధవారం ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విచారించేందుకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నిరాకరించింది. అయితే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని అతడికి సూచించింది. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో అతడిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అరెస్టు చేసింది.మరో వైపు ఒకే వ్యవహారంపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి కిరణ్‌కుమార్ రెడ్డి తరపు న్యాయవాది తీసుకెళ్లారు. ఈ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన విషయాల ఆధారంగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంలో తప్పేమి లేదని సీజేఐ జస్టిస్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. దీంతో ఈ కేసులో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. ఈ కేసులో అతడు ఏ9 నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే.